## పట్టణంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..



విభారే న్యూస్ మార్చి 19 ఎమ్మిగనూరు..బుధవారం రోజు ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి పట్టణం లోని పార్క్ రోడ్డు, ట్యాంక్ బండ్ రోడ్ ఏరియా నందు పారిశుధ్య పనులు పరిశీలించడం జరిగింది..

## అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్..



విభారే న్యూస్ మార్చి 19 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరు మునిసిపల్ కమిషనర్ ఎన్ గంగిరెడ్డి పట్టణం లోని శ్రీనివాస సర్కిల్ నందు గల అన్న క్యాంటీన్ నందు అల్పాహారం పంపిణీ తనిఖీ చేశారు. అక్కడి పంపిణీ,పారిశుధ్యం, గురించి ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది..

## పరిశ్రమల్లో ప్రమాదాలు నివారించండి

---జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 19-పరిశ్రమల్లో ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, పరిశ్రమల శాఖ డిప్యూటీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ అధికారి జి.బాలరాజు, ఎస్డిఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సుధాకర్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ పరిశ్రమల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని ఎదుర్కొనేందుకు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పరిశ్రమల యాజమాన్యాలను సూచించారు. అదే విధంగా పరిశ్రమల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించే సమయంలో సంబంధిత అధికారులను అందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు.

## ఈనెల 22న డిప్యూటీ సీఎం జిల్లాకు రాక..



విభారే న్యూస్ మార్చి 19 కర్నూలు జిల్లా ప్రతినిధి..ఈనెల 22వ తేదీన డిప్యూటీ సీఎం కర్నూలు జిల్లాకు రానున్నారు. ఈ మేరకు కలెక్టర్ పి. రంజిత్ బాషా, జిల్లా అధికారులు, ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. బుధవారం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జూన్ నెలలో 2 లక్షల ఫార్మ్ పాండ్స్ పూర్తి చేసే కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొంటారని తెలిపారు.

# శక్తి యాప్ పై జిల్లాలో 5 ప్రత్యేక శక్తి బృందాలు

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 19-రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలనే నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా వ్యాప్తంగా 05 ప్రత్యేక శక్తి బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి పాఠశాల,కళాశాల విద్యార్థులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగా 1950 మంది సెల్ ఫోన్లలో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలుకు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు మీ యొక్క సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్ ఓ ఎస్ బటన్ లేదా డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేస్తే మీ వద్దకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 /112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, నంద్యాల పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9154878120 మరియు ల్యాండ్ లైన్ నంబర్ 08514 225097 కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలి...

- కోడుమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ..



విభారే న్యూస్ మార్చి 19 కర్నూలు జిల్లా ప్రతినిధి.. కోడుమూరు పట్టణ సమీపాన నిన్నటి మంగళవారం నాడు దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తలపై పెట్రోల్ బోసి నిప్పు పెట్టిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇన్చార్జి అనంతరత్నం మాదిగ కోడుమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏపీ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అనంత రత్నం మాదిగ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని నిప్పంటించిన వారు ఒక్కసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది ఎందుకంటే మీ కుటుంబాలకు ఫీజు రీయంబర్స్మెంట్ గాని ఆరోగ్యశ్రీ గాని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలలో మీ కుటుంబంలో ఎవరో ఒకరు ఉంటారు ఆ విధంగా కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ముర్షత్ పీర్ ఖాద్రి కాంగ్రెస్ నాయకులు వై త్యాగరాజు కాంగ్రెస్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ ఎత్తేయాలి..

ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి- లియాఫీ..




విభారే న్యూస్ ఎమ్మిగనూరు మార్చి 19..ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి ఎత్తివేయాలని, ఏజెంట్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లియాఫీ1964 ఆల్ ఇండియా, జోనల్ డివిజన్ బ్రాంచ్ నాయకులు రమేష్ ఆంధ్రయ్య రామన్నబుర్లి జయరాం హరినాథ్ డిమాండ్ చేశారు. బుధవారం లియాఫీ 1964(ఎల్ఐసి ఏజెంట్ల సంఘం) చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రామ్ లీలా మైదానంలో ధర్నాకు మద్దతుగా ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ముందు ధర్నా కడప డివిజన్ ఉపాధ్యక్షులు ఆంధ్రయ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం లో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని, ఎల్ఐసి పాలసీలపై విధించే జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయాలని, పాలసీ ల పై బోనస్ రేట్లు పెంచాలని, లక్ష రూపాయల పాలసీలను పునర్ ప్రారంభించాలని, 55 సంవత్సరాల వరకు పాలసీలను అందుబాటులోకి తీసుకురావాలని, అలాగే ఏజెంట్లకు తగ్గించిన కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు ఏరినాథ్, అబ్దుల్ గఫూర్ ,జె.కె శివరాముడు,గురురాజ్, ప్రభాకర్, సుధాకర్, నీలకంఠ రెడ్డి సత్యా రెడ్డి,ఈరన్న, రామచంద్రుడు, కలుగొట్ల చంద్ర, ఆనంద్, లక్ష్మన్న, హరిమోహన్, రాచోటి స్వామి,తదితరులు పాల్గొన్నారు

## సకాలంలో పన్నులు చెల్లించండి---

పట్టణాభివృద్ధి కి సహకరించండి---

మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 19- 2024-2025వ ఆర్థిక సంవత్సరం ఈనెల 31వ తేదీతో ముగియనుందని ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి చార్జీలు, వ్యాపార ట్రేడ్ లైసెన్స్ రుసుములను సత్వరమే చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిబ్బంది తమ వద్దకు వచ్చి అడిగేంతవరకు బకాయిదారులు వేచి ఉండొద్దని, పన్ను చెల్లించడం భారంగా కాకుండా బాధ్యతగా భావించాలన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు పన్నులు దోహదపడతాయన్నారు. పన్నులు సకాలంలో చెల్లించ కుంటే 15 వ ఆర్థిక సంఘం నిధులు అగిపోయె ప్రమాదం ఉందన్నారు. ఆర్థిక నిధులు రాకుంటే పట్టణంలో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కావున పట్టణ ప్రజలు త్వరగా పన్నులు కట్టాలని కోరారు . లేని పక్షంలో కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు.


## ౨౦ రోజుల్లో డంప్ యార్డులో ఉన్న చెత్తను తొలగిస్తాము--

మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి---




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 19- నంద్యాల మున్సిపాలిటీ డంప్ యార్డులో పేరుకుపోయిన లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను తొలగింపుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోంటున్నామని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మున్సిపల్ కార్యాలయం లో విలేకరుల తో మాట్లాడుతూ నంద్యాల డంప్ యార్డు యందు దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల చెత్తను రెండు సిమెంటు పరిశ్రమ వారు రాత్రి పగలు టిప్పర్ల తో తీసుకెళ్లుతున్నారు. ఇరవై రోజుల్లో వేస్టేజి చెత్తను తొలగించడం జరుగుతుందన్నారు. అలాగే పీవీ నగర్. బస్టాండ్ ఎరియాల యందు టిప్పర్ల ఎక్కువగా తిరుగుతూ ఉండటం వల్ల ప్రజలు. చిన్న పిల్లలు. మరియు వృద్ధులు రోడ్ల పై ఎక్కువగా తిరగరాదు. ఈ విషయాన్ని స్థానిక వార్డు సెక్రటరీలు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

## శ్రీ చౌడేశ్వరీదేవికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి -



-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి మార్చి 19-బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం నందవరం చేరుకున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి శ్రీ చౌడేశ్వరీదేవి దేవాలయం ఈ ఓ గాండ్ల కామేశ్వరీ,, ఆలయ చైర్మన్ పాణ్యం వెంకట కుమార్ రెడ్డి లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ చౌడేశ్వరీ దేవి అమ్మవారికి కుంకుమార్చన, అర్చన తదితర విశేష పూజలు చేసిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కి ఆలయ మర్యాదలతో తీర్థ ప్రసాదం అందించారు. శాల్వతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయ ఇంచార్జిలు నరహరి విశ్వనాథ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రమణారెడ్డి. టీడీపీ నాయకులు ఉప్పరి అజయ్, గణపం పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**